## నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు

# పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**గద్వాల, జనవరి 9, ప్రభాతవార్త:** నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిపాదిత కళాశాలల కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.మే నెలలో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం గద్వాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అదనపు ఎస్పి శంకర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఈ కళాశాలల భవనాలను ప్రతిపాదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కళాశాలల్లో తరగతి గదులు, నీటి వసతి, విద్యుత్, సీసీ టీవీ కెమెరాల పరిస్థితి, ఇతరత్రా సౌకర్యాలపై సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులతో కలెక్టర్ మాట్లాడారు. అదనపు ఎస్పి శంకర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీట్ ప్రవేశ పరీక్ష సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



నీట్ సెంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


విద్యార్థినులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబడుతున్న కలెక్టర్

## పంతులమ్మలా మారి

# పాటలు బోధించి

- ఏనుగొండ కెజిబివిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- మధ్యాహ్న భోజనం మెనూ తప్పకుండా పాటించాలని అధికారులకు ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త:** ఏనుగొండలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పిల్లలకు కల్పిస్తున్న వసతులు, బోధనా, భోజన నాణ్యత, తదితర అంశాలపై విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సెలవుల సమయంలో ఆట పాటలతో పాటు మంచి అలవాట్లు అలవరచుకోవాలని, తల్లిదండ్రుల మాట వినాలని, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థినులకు సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు గణితం, సైన్స్, తదితర బోధన – మిగతా3లో..

# ఐఐఐటి లక్ష్యంగా చదవాలి

- లక్ష్యానికి అనుగుణంగా శ్రమించాలి
- డిజిటల్ మెటీరియల్ ప్రాక్టీస్ చేయాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాత వార్త :** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలో విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు తన స్వంత నిధులతో నిష్ణాతులైన అధ్యాపకుల చేత తయారు చేయించిన డిజిటల్ కంటెంట్ ఆధారిత స్టడీ మెటీరియల్స్‌ను హన్వాడ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) మహాత్మా జోతిబా పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిజిటల్ కంటెంట్ ఆధారిత స్టడీ మెటీరియల్స్‌ను క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఖాయమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. డిజిటల్ స్టడీ మెటీరియల్స్ ద్వారా విద్యార్థులు విషయాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు నిరంతర సాధన ద్వారా తమ ప్రతిభను మరింత పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఈ డిజిటల్ కంటెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిష్టాత్మక ఐఐఐటి కళాశాలల్లో సీటు పొందే అవకాశం ఉంటుందని, అందుకే ఐఐఐటి లక్ష్యంగా పెట్టుకుని పట్టుదలతో చదవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై పూర్తిగా దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరిగిందని, ఉచితంగా డిజిటల్ స్టడీ మెటీరియల్స్ అందించినందుకు ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, హన్వాడ సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండలంలోని సర్పంచులు బొట్టు శ్రీను, లింగం నాయక్, శ్రీను నాయక్, నాయకులు దేవేందర్, శ్రీరాములు గౌడ్, రఘుపతి రెడ్డి, మేకల శివ ఎంఇఒ గోపాల్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## రెండో విడత ఇండ్ల పంపిణీకి

# పనులు పూర్తి చేయాలి

**గద్వాల, జనవరి 9, ప్రభాతవార్త:** గద్వాలలో రెండో విడత రెండు పడకగదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాలలో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాలను, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో రెండు పడక గదుల ఇండ్లు మంజూరై గృహప్రవేశం చేసి నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరిగిందన్నారు. ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తనవంతుగా కృషిచేస్తానని పేర్కొన్నారు. రెండో విడతలో డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరలోనే కేటాయించడం జరుగుతుందన్నారు. రెండుపడక గదుల ఇండ్ల వద్ద మిగిలి ఉన్న విద్యుత్ పనులను త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నర్సింగ్ కళాశాల పనులు కూడా పూర్తి కావస్తుండడంతో ఈనెల 19న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.కేంద్రీయ విద్యాలయం కూడా ఇక్కడికి సమీపంలోనే ఏర్పాటు కానుండడంతో –మిగతా3లో..


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని

# పునరుద్ధరించాలి...!

- వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**వనపర్తి,జనవరి 9 ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థికంగా ఆసరాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్న అక్కసుతో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రపై ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈనెల 11న గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాలలో దీక్ష చేపట్టాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం ఉండాలి గాని బిజెపి పార్టీ లాగా పేర్లు మార్చుకుంటూ పోవడం సరికాదన్నారు. గతంలో 100% కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తున్న పరిస్థితిని గుర్తు చేశారు. కానీ బిజెపి ప్రభుత్వం మొండి వైఖరితో కేంద్ర ప్రభుత్వం 60% , రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఇవ్వాలని రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపుతుందన్నారు. వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కోట్ల వ్యయంతో

# క్రీడా ప్రాంగణ అభివృద్ధి

### మక్తల్ ఆరో వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్,జనవరి 9 ప్రభాతవార్త :** పట్టణం కేంద్రంలో నూతనంగా నిర్మించాలని తలపెట్టిన క్రీడాప్రాంగణాన్ని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి పరిశీలించారు.ఎంతోమంది క్రీడాకారులు ఉన్నప్పటికీ సరైన స్టేడియం లేక క్రీడాకారులు వెలుగులోకి రాకుండా పోతున్నారని, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు పట్టణంలో ఉన్నందున నూతన స్టేడియం నిర్మించాలని తలపెట్టినట్లు మంత్రి ఈసందర్భంగా వెల్లడించారు. రూ.5కోట్లవ్యయంతో చేపట్టనున్న స్టేడియం నిర్మాణ పనులను అధికారులు నాయకులతో కలిసి మంత్రి పరిశీలించారు. మంత్రి అధికారులకు పలు సలహాలు,సూచనలు చేశారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. అనంతరం పట్టణంలోని 16వవార్డ్‌లో సీసీరోడ్ల నిర్మాణానికి మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు.రోడ్డు వెడల్పు నిర్మాణానికి కొంత అడ్డుగా ఉన్న తన ఇంటిని పాడగొట్టాలని అధికారులను ఆదేశించారు. తను చిన్న తనంలో తిరుగాడిన వీధులను తానే సీసీరోడ్లు వేసి అభివృద్ధి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈసందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులతో, పెద్దవారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఏ.రవికు మార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ తోపాటు కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, కోళ్ళ వెంకటేష్, మెదరి శ్రీనివా స్, కావలి తాయప్ప, వాకిటి శ్యామ్, నాగరాజు, సాలంబిన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.


అభివృద్ధి పనులపై చర్చిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

# క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేలా సహకారం

- ముఖ్యమంత్రి కప్ రెండవ ఎడిషన్ క్రీడా జ్యోతి ర్యాలీ
- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి


క్రీడాజ్యోతితో ఎమ్మెల్యే, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 ప్రభాతవార్త:** జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించే విధంగా సహకారం అందిస్తామని వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి అన్నారు. జనవరి 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న సిఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడలకు సంబంధించి శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం లో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ క్రీడా జ్యోతిని వెలిగించి కొత్త బస్టాండ్ మీదుగా జరిగే ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేందుకు పులి, జింక గురించి వివరించారు. జింక కంటే పులి తక్కువ వేగంతో పరిగెడుతుందని కానీ జింకను ఎలాగైనా పట్టుకోవాలనే పట్టుదలతో ఉంటుందని అదే జింక ఎక్కడ నేను దొరికిపోతానో అనే భయంతో పరుగెడుతూ పులికి దొరికిపోతుందన్నారు. క్రీడాకారులు సైతం గెలవాలి అనే ఏకైక సంకల్పంతో పోటీ పడాలని ఉద్బోధించారు. విద్యార్థులు ఇతరత్రా వ్యాపకాల మీద కాకుండా చదువు, క్రీడల పై మాత్రమే దృష్టి పెట్టాలని సూచించారు. వనపర్తి జిల్లాకు క్రీడా పర్తి అని సైతం పేరుందని, వనపర్తి జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకొని, ఇదే మైదానంలో ఫుట్ బాల్ ఆడారని ఇదే మైదానంలో ఆడుతున్న క్రీడాకారులు స్ఫూర్తిని పొందాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వే నెంబర్ 55లో 25 ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ స్కూల్‌కు కేటాయించడం జరిగిందని, హాకీ గ్రీన్ టార్పెట్, స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ 2032లో భారత దేశానికి వచ్చే గోల్డ్ కప్‌లలో ఒకటి – మిగతా3లో..

# ప్రజలకు భరోసా ఇవ్వాలి..

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , యెన్నం హెల్త్ కిట్ అందజేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాత వార్త :** మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విశ్వసనీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు తన స్వంత నిధులతో అందిస్తున్న యెన్నం హెల్త్ కిట్ ను మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అంటే కేవలం చికిత్స అందించే కేంద్రం మాత్రమే కాకుండా ప్రజల నమ్మకానికి, భరోసాకు ప్రతీకగా నిలవాలని అన్నారు. అందుకే ఆసుపత్రిలో మౌలిక వసతుల అభివృద్ధి, అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పు, ప్రత్యేక వైద్య విభాగాల విస్తరణతో పాటు తగిన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలు, సాధారణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులో నాణ్యమైన వైద్యం పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రభుత్వ అనుమతులు –మిగతా3లో..


హెల్త్ కిట్టు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## పదో తరగతి

# విద్యార్థులకు సదావకాశం

### 50 రోజుల ఉచిత శిక్షణ అర్హతకు నేడే ప్రవేశ పరీక్ష

**మహబూబ్‌నగర్, జనవరి 9 ప్రజాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి 50రోజులపాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణను ఇవ్వనున్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించే ఈ శిక్షణకు అర్హత పొందాలంటే పదవ తరగతి విద్యార్థులు శనివారం (జనవరి10), ఉదయం 10గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మోడ్రన్ హైస్కూల్‌లో నిర్వహించే పరీక్షకు హాజరుకావాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదోతరగతి విద్యార్థులు ప్రతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం ప్రతి మీడియం నుండి 5మంది మాత్రమే పరీక్షలో పాల్గొనాల్సి ఉంది. ఈ శిక్షణ జనవరి 19 నుంచి మార్చి 10 వరకు ఉంటుంది ఈ అవకాశాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వినియోగించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు

**గద్వాల జనవరి 9, ప్రభాతవార్త:** వికసిత్ భారత్ లక్ష్యంతో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ మరింత మెరుగు పరుస్తూ జీ రామ్ జీ బిల్లు ను కేంద్రం తీసుకువచ్చిందనీ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎం.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.కి బదులు జీ రామ్ జీ అని పేరు పెట్టడం జరిగిందన్నారు.గతంలో మహాత్మాగాంధీ పేరు పథకానికి ఉన్నా, ఎప్పుడైనా ఉపయోగించారా అని ప్రశ్నించారు.జీ రామ్ జీ అంటే.. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవక మిషన్ గ్రామీణ అని స్పష్టం చేశారు.ఈ పథకంలో వ్యవసాయ పనులు ఉన్న సమయంలో కూలీల కొరత లేకుండా 60 రోజులు హాలీ డే వెసులుబాటు కల్పించిందనీ,కూలీలకు వేతనం పెంచాలని, పని పూర్తయిన 15 రోజుల వ్యవధిలో వేతనం చెల్లించాలని, పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలనే నిబంధనలు కేంద్రం తీసుకువచ్చిందన్నారు.వికసిత్ గ్రామం కోసం గ్రామ సభ లో ప్రణాళిక తీర్మానం నిర్ణయించాలనే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.నిధుల దుర్వినియోగం జరగకుండా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకత తీసుకురావడమే కేంద్రం ఉద్దేశ్యం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందనీ, జీ రామ్ జీ బిల్లు పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.గతంతో పోల్చితే ప్రతి ఏటా ఎక్కువ నిధులు మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తుందనీ,ఉపాధి పనులను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు.ఇప్పటికీ అనేక గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్‌కి అదనపు గదులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలు ఉన్నాయనీ,మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపాధి కల్పన దిశగా కేంద్రం ముందుకు వెళ్తుందన్నారు.మహాత్మా గాంధీ చివరి పలుకులు ఈ పథకం పేరులో ఉన్నాయనీ, మహాత్మా గాంధీకి, కాంగ్రెస్ అగ్ర నాయకతంలో ఉన్న నేతలకు ఎటువంటి బంధం లేదనీ, మహాత్మా గాంధీ కుటుంబ సభ్యులు కూడా వీళ్ళు కాదన్నారు.గాంధీ పేరు పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందుతున్నారు. వికసిత్ భారత్ కాపీ కొట్టి రైసింగ్ తెలంగాణ అని రేవంత్ రెడ్డి పెట్టారనీ,గ్రామాల అభివృద్ధి జరుగుతేనే రాష్ట్రా అభివృద్ధి దేశ అభివృద్ధి సాధ్యం అన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో నరేంద్రమోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందనీ,కాంగ్రెస్ దుష్ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు.స్వచ్ భారత్ లో గాంధీ జీ ఫోటో ఉంటుందనీ,అది మహాత్మా గాంధీ కి బీజేపీ ఇచ్చే గౌరవం అన్నారు.కాంగ్రెస్ ఈ పథకాన్ని రాజకీయం చేయాలనే దుర్బుద్ధితో ఉందనీ,జూరాల ప్రాజెక్ట్ పైన ఆధారపడిన జిల్లా పాలమూరు అని,జూరాల ప్రాజెక్ట్ నిర్వహణ సరిగా లేక జూరాల ఆయుష్షు తగ్గుతుందన్నారు.జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం బ్రిడ్జి నిర్మాణం చేయాలని, లేదంటే ప్రాజెక్ట్ కే ప్రమాదమని ప్రభుత్వం దృష్టికి –మిగతా3లో..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

### పథకంలో కూలీలకు మెరుగైన సౌకర్యాలు

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ

## ఉపాధ్యాయుల నిరసన

**మక్తల్ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ పిలుపుమేరకు, దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా, మంతన్ గోడ్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను వ్యక్తం చేశారు. 2010లోపు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, సూర్యచంద్ర, శ్రీనివాసరావు, లక్ష్మీ నరసింహ చారి, సునంద శ్రీకాంత్, పరమేశ్వరి, మంజుల, మమత తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

## తండా సమస్యల్ని పరిష్కరిస్తాం: సర్పంచ్ బాలయ్య

**నవాబుపేట,జనవరి 9 ప్రభాతవార్త :** మెయిల్వాడుక తండా రెండు తాండాల త్వరలో పరిష్కరి స్తామని కాకర్లపాడు సర్పంచ్ బాలయ్య అన్నారు. నూతనంగా ఎన్నికైనటువంటి కాకర్ల పహాడ్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి మెయిల్వాడక తాండ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు దేవేందర్, ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి దేవేందర్ గౌడ్ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు మెంబర్ లోకేష్ శ్రీరామ్ ఫైనాన్స్ అసోసియేషన్ తరపున తండా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 20 నుండి 30 మందికి స్కూల్లో ఉన్న విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి రెండు స్కూల్ యూనిఫామ్‌లు అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బాలయ్య, ఉప సర్పంచ్ అంబేద్కర్, కార్యదర్శి శ్రీలత, వార్డు సభ్యులు అంబుజ అమరేందర్, లోకేష్ రమేష్, లక్ష్మి, నిర్మల, భాగ్య, యాదయ్య, మంగ్యా నాయక్, మైసమ్మ మాజీ చైర్మన్స్ సుభాన్ చారి, పాశం కృష్ణయ్య, తండా మాజీ సర్పంచ్ జంకమ్మ శంకర్ నాయక్, మాజీ వార్డు సభ్యులు,తాండ నాయకులు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొనడం జరిగింది.


నూతన పాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

## మండల విద్యాధికారిచే పీఆర్‌టియు డైరీ ఆవిష్కరణ

**మక్తల్ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** మక్తల్ మండల విద్యాధికారి అమీరుద్దీన్‌చే మక్తల్ మండల శాఖ పీఆర్‌టియు టిఎస్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఎంఆర్‌సి కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా మండలవిద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తగా ఉంటూ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలి అని రాబోయే పదవ తరగతి పరీక్షలలో మండలం మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు గోపాల్ రెడ్డి, బాబులతో పాటు మండల అసోసియేట్ అధ్యక్షులు ఆర్కే అశోక్, రాష్ట్ర అసోసియేట్స్ విధూర్ కుమార్, చంద్రశేఖర్, బాలరాజులు , జిల్లా బాధ్యులు చింతకుంట రామ్‌కిరణ్, వివేకానంద,రాము, కె.అశోక్ కుమార్, మండల అధికార ప్రతినిధి డి. వెంకటేష్, రాజేష్ కుమార్, జైపాల్, గురురాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పిఆర్‌టియు డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పాఠశాలలకు ప్రెషర్ కుక్కర్ల వితరణ

**శ్రీరంగాపూర్, జనవరి 9 ప్రభాతవార్త :** శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలకు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు రెండు 12 లీటర్ల ప్రెషర్ కుక్కర్ లను వితరణ చేయడం జరిగింది. గతంలో ఆయన పాఠశాలను సందర్శించినప్పుడు మధ్యాహ్నం భోజన కార్మికులు పప్పు సాంబార్ చేసే తరుణంలో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను శ్రీహరి రాజుకు చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని అర్థం చేసుకొని ప్రెషర్ కుక్కలను వితరణ చేయడం జరిగింది. ఇందుకుగాను మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రయ్య, గోవిందు, విష్ణు, రామరాజు, బహుజన రమేష్, టైలర్ అంజి, సమీర్, అఖిల్, సంపత్తు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాక్ పార్లమెంట్ నిర్వహణ

**నవాబ్‌పేట, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు శంకర్, ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా లోక్ సభ సమావేశాల్లో దేశంలోని సమస్యలపై చర్చించడం, బిల్లులు ప్రవేశపెట్టడం, ఆమోదించడంతో పాటు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల విమర్శలతో చర్చ వాడి వేడిగా జరిగింది. ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ నాగ్య నాయక్, ఉపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టసభలపై అవగాహన కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమకాలీన సమస్యలపై విద్యార్థులకు అవగతం అవుతుందని, విమర్శలు, ప్రతి విమర్శలతో మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తనదైన శైలితో విజయవంతంగా విద్యార్థులను ప్రోత్సహించి సమాజంపై అవగాహన పొందేలా ఉపాధ్యాయులు శంకర్ చేసిన కృషిని ఉపాధ్యాయ బృందం కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థినులతో పాటు మండల విద్యాధికారి నాగ్య నాయక్, ఉపాధ్యాయులు శంకర్, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శ్రీనివాసులు,లక్ష్మణ్, రాధాకృష్ణ, శ్రీధర్, చంద్రకళ, అనురాధ, కృష్ణవేణిలు ఉన్నారు.

## హోంగార్డుల సంక్షేమానికి పోలీసు శాఖ అండ

**బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణి చేసిన ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్ క్రైమ్, జనవరి 9 ప్రభాతవార్త :** హోంగార్డు అధికారుల సంక్షేమానికి జిల్లా పోలీసుశాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. శుక్రవారం హోంగార్డ్ అధికారుల సంక్షేమ నిధుల నుండి ఎండి రఫియుద్దీన్ భార్యకు జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10వేలు, బి.కంకిరెడ్డి కుమారునికి జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10వేలుఈ రెండు వైద్య రీయింబర్స్‌మెంట్ చెక్కులను జిల్లా ఎస్పీ డి. జానకి లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే హోంగార్డు అధికారుల సంక్షేమం పోలీసు శాఖకు అత్యంత ముఖ్యమని, అవసర సమయంలో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐలు నగేశ్, కృష్ణయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న చేస్తున్న ఎస్పీ జానకి

## ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ద్రోణదత్తా

**మహబూబ్‌నగర్, జనవరి 9 ప్రభాతవార్త :** ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు చత్తీసఘడ్ రాష్ట్రం రాజన్ గౌన్ లో జరిగే జరిగే 69వ స్కూల్ గేమ్స్ అండర్ 17 బాస్కెట్ బాల్ జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాల ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.ద్రోణదత్తా క్రీడా నైపుణ్యం కనబరిచి తెలంగాణ రాష్ట్ర బాలుర అండర్ 17 బాస్కెట్ బాల్ బాలుర జట్టులో స్థానం కైవసం చేసుకున్నారు. కె.ద్రోణదత్తా 2024లో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం రాజన్ గౌలో జరిగిన ఎస్ జీ ఎఫ్ అండర్17 బాస్కెట్ బాల్ జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్, 40వ జాతీయస్థాయి యూత్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్‌జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వాహక కార్యదర్శి డా. శారదాబాయి. పీడీ ఫారుఖ్ ముక్రం, మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మక్సూద్ బిన్, అహ్మద్ జాకీర్ అడ్వకేట్, నసురుల్లా హైదర్, చైర్మన్ మీర్ అర్షద్ అలీ, మొహమ్మద్ ఇలియాస్, కె సుభాన్ జి, మహబూబ్ నగర్ బాస్కెట్ బాల్ సంఘం కోచ్ మహమ్మద్ షకీల్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభచాటి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అభినందించారు.


ద్రోణదత్తా

### ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేసేందుకు

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**జిల్లా పరిశ్రమల మేనేజర్ టి. రామలింగేశ్వర్ గౌడ్**

**గద్వాల, జనవరి 9, ప్రభాతవార్త:** పీ.యం.ఎఫ్.యం.ఈ పథకం ద్వారా జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా పరిశ్రమల మేనేజర్ టి. రామలింగేశ్వర్ గౌడ్ అన్నారు.శుక్రవారం ఐడీఓసీ లోని జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయంలో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం ద్వారా ఆహార ప్రాసెసింగ్ రంగంలో స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పించవచ్చని తెలిపారు.కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయదలచిన వారు లేదా ఇప్పటికే ఉన్న చిన్న యూనిట్లను విస్తరించాలనుకునే వ్యక్తిగత లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 35 శాతం వరకు క్రెడిట్‌లింక్డ్ సబ్సిడీ అందిస్తుందని, ఒక్కో యూనిట్‌కు గరిష్టంగా రూ.10లక్షల వరకు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని వివరించారు.18 సంవత్సరాలు నిండిన వారు మరియు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు.ఎఫ్‌పీఓలు, స్వయం సహాయక సంఘాలు మరియు సహకార సంఘాల ద్వారా చేపట్టే సమూహ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ విధంగా చేపట్టే ప్రాజెక్టులకు గరిష్టంగా రూ.3 కోట్ల వరకు వ్యయంతో 35 శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం లభిస్తుందని చెప్పారు.చిన్న తరహా పారిశ్రామికవేత్తలు అధిక వ్యయంతో యంత్రాలు కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కామన్ ఇంక్యుబేషన్ సెంటర్లను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కేంద్రాల్లో ఉత్పత్తుల ప్రాసెసింగ్, నాణ్యత పరీక్షలు మరియు అవసరమైన శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, సెర్ప్, మెప్మా, డీఆర్డీఏ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి,ఆహార ప్రాసెసింగ్ రంగంలో ఆసక్తి ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి ఈ పథకానికి అనుసంధానం చేయాలని అధికారులు సూచించారు. ఇతర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేయడం ద్వారా లబ్ధిదారులకు మరింత లాభం చేకూరుతుందని తెలిపారు.ఈ పథకం సంబంధించి పూర్తి సమాచారం, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ మరియు దరఖాస్తు ప్రక్రియలో సహాయం కోసం జిల్లా రిసోర్స్ పర్సన్ చిన్ని కృష్ణ సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకోసం 9701567326, 9491036053 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ మేనేజర్ నవీన్ కుమార్ బసురి,ఏడి-హ్యాండ్లూమ్స్ గోవిందయ్య, ఏడి-ఫిషరీస్ షకీలా భాను,ఏడి-అగ్రికల్చర్ సంగీత,ఉద్యాన శాఖ అధికారి అక్బర్ భాషా డీవీఏహెచ్ఓ,ఏపీఎం,మెప్మా జిల్లా కోఆర్డినేటర్ తదితర అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అధికారి రామలింగేశ్వర గౌడ్

# కాంగ్రెస్ పాలనలో మహిళలకు తీవ్ర అన్యాయం

- అబద్ధపు హామీలతో సర్కారు పాలన
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- ఎన్ హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల జనవరి 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హామీల అమలు పేరుతో రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని, తెలంగాణ రాష్ట్ర పాలనలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, అభివృద్ధి విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విమర్శించారు. శుక్రవారం గద్వాల మండలం కుర్వపల్లి గ్రామంలో మహిళా కూలీ రైతులతో మాట్లాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో మహిళలకు అందాల్సిన పథకాలలో ఇబ్బందుల గురించి వారు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2024లో రెండు సీజన్ల రైతు భరోసా పథకం అమలులో అసమర్థత చూపించారని, రైతు ప్రక్షాళన పేరిట ఇచ్చే నిధులను సకాలంలో ఇవ్వకుండా రైతులను మోసం చేశారన్నారు. రైతులకు రైతుబంధు పథకం ఇవ్వకుండా నిరక్ష్యం చేయడం దారుణమన్నారు.గృహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని, వృద్ధాప్య పింఛన్ 4000 వేలు ఇస్తామని మోసం చేసిందని పేర్కొన్నారు. గృహ జ్యోతి కింద ప్రతి మహిళలకు 500 గ్యాస్ సబ్సిడీ అందజేస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సర్వే పేరుతో కాలయాపన చేస్తూ పేదలకు అర్హతల పేరుతో అడ్డంకులు పెడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు కేటాయించేలా చూస్తున్నారని ఆరోపించారు. పేదల కోసం సంక్షేమ ప్రజలకు పథకాలు అందేందుకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేస్తున్నామని త్వరలో రానున్న మున్సిపాలిటీ,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు మీసాల కిష్టన్న, జమ్మన్న, గోపాల్, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.


మహిళా కూలీలతో మాట్లాడుతున్న రంజిత్ కుమార్

# రాష్ట్రస్థాయిలో నిలిచిన ఫతేపూర్ హైస్కూల్

**హెడ్మాస్టర్ వెంకటమ్మకు ఢిల్లీకి ఆహ్వానం**

**నవాబుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా విక్షిత్ భారత్ స్కూల్ ళ్లలో ఎన్‌సీఎస్ఎల్, ఎన్ఐఈ పిఏ, లో రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచిన మన మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాల మండల పరిధిలోని ఫతేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జాతీయ స్థాయిలో ప్రధానోపాధ్యాయురాలు కొల్లూరి వెంకటమ్మ ఫతేపూర్ పాఠశాలకు గుర్తింపు తెచ్చింది. ఢిల్లీలో జరిగే ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో వికసిత్ భారత్ ఇన్నోవేటివ్ పాతవేస్‌పై జాతీయ సమావేశంలో పాల్గొనడానికి ఎన్నికైన స్కూల్ ప్రధానోపాధ్యాయుల నాయకత్వ లక్షణాలను పంచుకోవడానికి జిహెచ్ఎం వెంకటలక్ష్మిని ఢిల్లీకి రమ్మని అధికారులు ఆహ్వానం పంపడం జరిగింది. ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యా ప్రమాణాలు, పాఠశాలకు నియమ నిబంధనలు పాటిస్తూ పాఠశాల పర్యావరణం విద్యార్థుల నడవడిక జీవిత లక్ష్యాలు చేదించడంలో జిహెచ్ఎం వెంకటలక్ష్మి తన వంతు పాత్ర పోషించింది. ప్రధానోపాధ్యాయురాలు పనిచేసిన ప్రతి స్కూల్లో పాఠశాల పర్యావరణాన్ని విద్యార్థుల విద్యా ప్రమాణాలు విద్యార్థులకు కావాల్సిన వసతులు కల్పించడంలో జిహెచ్ఎం వెంకటలక్ష్మి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆమె విధులకు గైర్హాజరు కాకుండా స్కూల్ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆమె చూపిన చొరవను గతంలో పనిచేసిన విద్యార్థులు తల్లిదండ్రులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారరత్ లో భాగంగా 2025, 26 సంవత్సరంలో ప్రభుత్వ సహాయక పాఠశాలలను అర్జీలను అందుకోగా, జాతీయస్థాయిలో కేవలం 55 జిల్లా పరిషత్, ప్రజా పరిషత్ పాఠశాలలను కఠినమైన ప్రక్రియ ద్వారా ఎంపిక చేయగా, మన జిల్లాకు చెందిన ఫతేపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌ను నెంబర్ వన్‌గా ఎంపిక చేయడం పాఠశాల హెడ్మాస్టర్ కొల్లూరి వెంకటమ్మని పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీధర్ ,రాము, శాంతి శ్రీ ,శారద, జగదీష్, పాండురంగయ్య, శ్రీకాంత్, గ్రామస్తులు జిల్లా వ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. ఈ మేరకు 17 నుండి 19వ తేదీ వరకు ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో జరిగే ఇన్నోవేషన్ సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మి బయల్దేరున్నారు. హెడ్మాస్టర్ వెంకటలక్ష్మిది నవాబుపేట మండల పరిధిలోని ఎనుమనుగండ్ల, కావడం మండల ఉపాధ్యాయ సిబ్బంది బంధువులు మిత్రులు వెంకటలక్ష్మికి జాతీయస్థాయిలో ఢిల్లీ ఇన్నోవేషన్ సెంటర్ నుండి పిలుపు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.


హెచ్‌ఎం వెంకటమ్మ


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

# యాసంగి పంటకు నీటి విడుదల కోరుతూ ధన్వాడ రైతుల వినతి

**190 ఎకరాల పంటకు జీవనాధారం కావాలి**

**ధన్వాడ, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడ పెద్ద చెరువు నుంచి యాసంగి పంట సాగునీటి కోసం నీటి విడుదల చేయాలని స్థానిక రైతులు తహసిల్దార్‌కు, ఇరిగేషన్ శాఖ అధికారులకు రాతపూర్వక వినతిపత్రం అందజేశారు. పెద్దతూము క్రింద ఉన్న సుమారు 190 ఎకరాల వ్యవసాయ భూములకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే నీరు విడుదల చేస్తే రైతులకు పెద్ద ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. రైతులు అందజేసిన వివరాల ప్రకారం, యాసంగి సాగు ప్రారంభమై వారం రోజులు అయినప్పటికీ చెరువులో నీటి నిల్వ ఉండగానే విడుదల చేయకపోవడం వల్ల పంటలు అలస్యమవుతున్నాయని, మరి కొంత కాలం ఆలస్యం అయితే పంట కోతలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. చెరువు నుంచి రిజర్వ్ నీళ్లను సమయానికి విడుదల చేస్తే వరి పంటలకు తగినంత నీరు అందుతుందని పేర్కొన్నారు. ఈ వినతిపత్రం సమర్పణలో గ్రామంలోని ప్రముఖ రైతులైన కందూరు శ్రీనివాస్ రెడ్డి, పటేల్ నరసింహులు, ముసలి గారి నరసింహులు, ఆర్కోట్ వెంకటరెడ్డి,గుంజనూరు మల్లేష్, సాకల నరసింహులు,శుభాలప్ప,కొండప్ప,కొండప్ప బొద్రాయి,గడ్డప్ప,నెంబర్ బాలప్ప తదితరులు పాల్గొన్నారు. పంట కోసం ఎదురుచూస్తున్న రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. తహసిలానదర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు వినతిని స్వీకరించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చినట్లు సమాచారం. నీటి విడుదలపై త్వరలోనే నిర్ణయం వెలువడనుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


అధికారులకు వినతి పత్రం సమర్పిస్తున్న రైతులు

# వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ప్రచురించాలి

**వనపర్తి,జనవరి 9 ప్రభాతవార్త :** జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఓటర్ జాబితాపై వచ్చిన అభ్యంతరాల్ని పరిష్కరించి ఈ నెల 12 వ తేదీన వార్డు వారీగా తుది ఓటర్‌జాబితా ప్రచురించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల కార్యాచరణ సంసిద్ధత గురించి మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఓటర్ జాబితాపై వచ్చిన అభ్యంతరాల్ని పరిష్కరించి ఈ నెల 12 వ తేదీన వార్డు వారీగా ఫోటోలతో కూడిన తుది ఓటర్ జాబితా ప్రచురించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన పోలింగ్ కేంద్రం వారీగా తుది ఓటర్‌జాబితా ప్రదర్శించాలని సూచించారు.ఓటర్ల వార్డు మ్యాపింగ్ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే సరిచేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ఓటర్లు ఎవరైనా ఓటర్ జాబితాలో నమోదయి ఉంటే వారిని అన్ మ్యాప్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు అత్యంత పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఆయా మున్సిపాలిటీలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించేలా సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించి కావలసిన ప్రాంతాలను, భవనాలను గుర్తించి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో సకల సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రతి ఒక్క కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ విధంగా మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్

## రహదారి భద్రత కార్యాచరణ కార్యక్రమం

**పాల్గొన్న వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ అడ్వకేట్ కళ్యాణి**


ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్,జనవరి 9 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం శ్రీశ్రీరంగనాయక స్వామి టెంపుల్ దగ్గర పర లీగల్ శ్రీరంగాపూర్ కోఆర్డినేటర్ కల్పన ఆధ్వర్యంలో రహదారిభద్రత కార్యచరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ అడ్వకేట్ కళ్యాణి శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు, శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్‌మద్దిలేటి రహదారి భద్రతకార్యకరణ కార్యక్రమం నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాల గురించి వివరించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ యువతీ, యువకులు, మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెరువులో చేప పిల్లల విడుదల


ఉప్పునుంతల మహా సముద్రంలో వదులుతున్న చేప పిల్లలు

**ఉప్పునుంతల,జనవరి 9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల మహాసముద్రంలో శుక్రవారం చేపపిల్లలను గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అదేవిధంగా కంసాని పల్లి మర్యాద సముద్రం, లక్ష్మాపురం వెంకటేశ్వర చెరువులలో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీని వాసులు, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెబ్బేటి నిరంజన్, ఉప సర్పంచ్ శైలజ వెంకటయ్య గౌడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టఅనంతరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్,మత్స్యశాఖ నాయకులు మేడమోని శ్రీనివాసులు,బక్కయ్య, చానమోని నారయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, వార్డు సభ్యులు మేడమోని మల్లేష్, కలమ్మ, తిరుపతయ్య, అంతటి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంసానిపల్లి హైస్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**ఉప్పునుంతల, జనవరి 9ప్రభాతవార్త :** మండలంలోని కంసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా మకర సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గాలిపటాల ప్రదర్శన, బోగీ మంటలు, గంగిరెద్దుల ప్రదర్శన తదితర అంశాలపై విద్యార్థులు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చీమర్ల లలితమ్మ, ఉపసర్పంచ్ పోల జితేందర్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్,మేడి పూర్ మల్లికార్జున్, కట్ట మల్లారెడ్డి, మహేశ్వరి, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, సలీంలు పాల్గొన్నారు.

## ఈనెల 13న దివ్యాంగులకు పరికరాల పంపిణీ

**మహబూబ్‌నగర్,జనవరి 9 ప్రభాతవార్త :** జిల్లాలోని దివ్యాంగులు వయోవృద్ధులు అక్టోబర్ 2024, జూన్ 2025లో అలింకో హైదరాబాద్ వారిచే జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు వయోవృద్ధులకు సులభంగా జీవించడానికి చలన పరికరాల కొరకు అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించారు. అందులో అర్హత పొందిన దివ్యాంగులు వయోవృద్ధులకు చలన పరికరాల పంపిణీ కార్యక్రమము జనవరి13న ఉదయం 9.30 గంటలుకు మహబూబ్‌నగర్ మెట్టుగడ్డలోని స్టేట్ హోమ్ గ్రౌండ్‌లో నిర్వహించబడును, కావున అర్హత పొందిన దివ్యాంగులు, వయోవృద్ధులు పాల్గొనవలసిందిగా ఎస్ జరీనా బేగం, జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

## దేవదారి కుంట తండాలో గ్రామపంచాయతీ సందర్శన


తండాలో పంచాయతీ కార్మికులకు వేతనాల పంపిణీ

**ఉప్పునుంతల, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని దేవదారి కుంట తండాను శుక్రవారం మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి చందర్‌లాల్,గ్రామపంచాయతీ కార్మికులు,సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

## ◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

**గద్వాల, జనవరి 9,ప్రభాతవార్త:** వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా సంబంధిత అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జల జీవన్ మిషన్, జిల్లా నీటి మరియు పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్, హర్ ఘర్ జల్, తదితర కార్యక్రమాలు తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఉద్దేశించినవని పేర్కొన్నారు. ఈ నెల మూడవ వారంలోగా ప్రతి మండలంలో రెండు ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలలో విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించిన పూర్తి తాగునీటి సమాచారాన్ని ఈ పంచాయతీ డాష్ బోర్డులో జనవరి 26 లోగా అప్లోడ్ చేసేలా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు లేనప్పటికీ సరఫరా లో ఆకస్మికంగా వచ్చే ఇబ్బందులను అప్పటికప్పుడు పరిష్కరించేలా ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న వివిధ త్రాగునీటి పథకాలు, వాటి నిర్వహణ, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పూర్తి అవగాహనతో పని చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే వివిధ తాగునీటి పథకాలకు నిధులను పొందడం జరుగుతుందన్నారు. ఫలితంగా భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పౌరుడికి అవసరమైన నీటి సరఫరా చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగాజిల్లాలోని 39ప్రభుత్వ పాఠశాలలలో వివిధ కారణాలతో తాగునీటి సరఫరా నిలిచిపోయిందని విద్యాశాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌నర్సింగరావు, జెడ్పిడిప్యూటీ సీఈవో నాగేంద్రం, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, ఈఈలు శ్రీధర్ రెడ్డి, పరమేశ్వరి, డిఈ కృష్ణ, ఆయా మండలాల ఏఈలు, భూగర్భ జల, వ్యవసాయ, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## ఇండియన్ అథ్లెటిక్ టోర్నమెంట్‌కు పియు జట్టు


క్రీడాకారులను అభినందిస్తున్న రిజిస్ట్రార్

**మహబూబ్‌నగర్, జనవరి9 ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్‌జోన్‌ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కర్ణాటకలో ఈనెల 12 నుంచి 16 వరకు జరిగే ఆల్ ఇండియా అథ్లెటిక్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ అథ్లెటిక్ స్త్రీ, పురుషుల క్రీడాకారులు బయలుదేరారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ॥జిఎన్ శ్రీనివాస్ ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి వారికి ట్రాక్‌సూట్, టీం యూనిఫాంలు అందజేసి క్రీడల్లో వ్యక్తిగత క్రీడలో మంచి నైపుణ్యాలు సాధించి పాలమూరు యూనివర్సిటీకి ఒక గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ॥ పూస రమేష్ బాబు మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన క్రీడా సదుపాయాలను కల్పిస్తామనిఅదేవిధంగా క్రీడాకారులుకూడా మంచి ప్రతిభతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఎన్ చంద్ర కిరణ్ , యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా.వై. శ్రీనివాసులు, కోచ్ భాను ప్రకాష్, వై.సాగర్ లతో ఎంపికైన క్రీడాకారులు వై శ్రీనివాస్, రామాంజనేయులు,కె. శివ, సాయికిరణ్ ఎన్ నికితలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగకు జెకె ట్రస్ట్ సేవలు

**నవాబ్‌పేట, జనవరి 9 ప్రభాతవార్త :** రానున్న సంక్రాంతి పండగకు జెకె ట్రస్ట్ మండల కేంద్ర ప్రజలకు తమ సేవలను మరిన్ని పెంచింది. గ్రామ యువకులకు సంక్రాంతి సంబరాల నేపథ్యంలో క్రికెట్ కిట్లను, టీ షర్ట్‌లను క్రీడాకారుల జట్లకు అందించటం జరిగింది. అలాగే జెకే ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. అనంతరం నవాబుపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మల్లెపాక చెన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ జెకే కుటుంబ ట్రస్ట్ ద్వారా 25 కిలోల బియ్యం, రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే నేడు శనివారం పింఛన్ల పంపిణీ, సోమవారం పండగ సరుకుల పంపిణీ, వచ్చే గురువారం కోళ్ల పంపిణీ జరుగుతుందని జెకె ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## యూరోకిడ్స్ ప్రీస్కూల్‌లో సంక్రాతి సంబరాలు


ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

**జడ్చర్ల, జనవరి 8 ప్రభాతవార్త :** జడ్చర్లలోని స్థానికంగా ఉన్న యూరోకిడ్స్ ప్రీస్కూల్ లో సంక్రాంతి సందర్భంగా రంగోలి పోటీలు నిర్వహించారు. యూరోకిడ్స్ టీచర్స్, యాజమాన్యం వారు సంక్రాంతిని ప్రతిబింబించేలా హరిదాసు, భోగిమంటలు, పులగం, గ్రామాల్లో కనిపించే వాతావరణాన్ని బొమ్మల రూపంలో ప్రదర్శించారు. అనంతరం రంగోలి పోటీల్లో పేరెంట్స్ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారికీ బహుమతులు ప్రధానం చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, స్థానిక నాయకులు పాలది రామ్‌మోహన్,కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, రఘురాం గౌడ్ పాల్గొని బహుమతులు ప్రధానం చేసారు.

## వార్డుల కేటాయింపులో ఎస్సీలకు అన్యాయం

### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు దళిత సంఘాల నాయకుల వినతి

**గద్వాల, జనవరి 9, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల వార్డుల కేటాయింపులో ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని గద్వాల పట్టణ దళిత సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం వారు ఈ విషయంపై అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు కలిసి ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం వార్డుల కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. భారత రాజ్యాంగం ఎస్సీలకు 15శాతం రిజర్వేషన్లు కల్పించిందని,ఈ రిజర్వేషన్ల ప్రకారం పట్టణంలోని ఎస్సీలకు, ఎస్సీ ఉపకులాలకు ఆరు వార్డుల కేటాయింపు జరగాలన్నారు. పట్టణంలోని 37 వార్డుల వుండగా, వాటిలో 4 మాత్రమే ఎస్సీలకు రిజర్వు అయ్యాయనీ, ఎస్సీల రిజర్వేషన్ల ప్రకారం ఆరు వార్డులు ఎస్సీలకురిజర్వు కావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు శ్రీనివాస్, జమ్మిచేడు ఆనంద్ పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ సాధనకై అసెంబ్లీలో గళమెత్తాలి

### ఎమ్మెల్యే విజయుడుకు టీఆర్‌పీ నేత కొమ్ముల ప్రవీణ్‌రాజ్ వినతి

**అలంపూర్ జనవరి9, ప్రభాతవార్త:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీల) సమగ్ర అభివృద్ధి కోసం తక్షణమే చట్టబద్ధతతో కూడిన బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై గళమెత్తాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం అలంపూర్‌లో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్, బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రాష్ట్రంలో మెజారిటీ జనాభా కలిగిన బీసీలకు బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించకపోవడం అన్యాయమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీలకు కూడా ప్రత్యేక సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు మళ్ళించకుండా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యానిధులు,కార్పొరేషన్ రుణాల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీ వేదికగా గొంతు వినిపించాలని కోరారు. వినతి పత్రం అందుకున్న ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందిస్తూ,బీసీల సమస్యలు, సబ్‌ప్లాన్ ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డేవిడ్,అడ్వకేట్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న బీసీ నాయకులు

## సమస్యల పరిష్కారానికి కృషి

### గ్రామసభలో సర్పంచులు


మామిళ్ళపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ మొకురాల మోహన్‌గౌడ్

**ఉప్పునుంతల, జనవరి9 ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని గ్రామ సర్పంచులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెని మిళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పారి శుద్ధ్య పనులు,విద్యుత్ దీపాలఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ అన్నారు. ఈ గ్రామసభలో సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కేతావత్ జైపాల్, ఐకెపి ఎపిఎం బాలచందర్, సిసి శ్రీనివాసులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మామిళ్ళపల్లిలో:** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ ప్రాంగణంలో గ్రామసభ గ్రామ సర్పంచ్ మొకురాల మోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిన్న, సన్నకారు రైతులు బీడు భూమి అభివృద్ధి పనుల కోసం, భూమి చదును, వాలు కట్టలు, ఫారం ఫాండ్స్ నీటి కుంటల నిర్మించే పనులు, పశువుల కొట్టాలు, తోటల పెంపకం లాంటి పనులలో చిన్న సన్నకారు రైతులు వినియోగించుకోవాలని అన్ని పనుల్లో పెద్ద ఎత్తున వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి జరిగే ఉపాధి హామీ పథకంలో కూలీలు పాల్గొనాలని పథకం ఉద్దేశాలను పూర్తిస్థాయిలో పనిచేయాలని ఈ జి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారోజు ఉమాపతి ఆచార్యులు వివరించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ మొకురాల మోహన్ గౌడ్‌తో పాటు ఉప సర్పంచ్ సైదులు, పంచాయతీ కార్యదర్శి పవన్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, ఈజీఎస్ కూలీలు పాటు రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం ప్రారంభం




**మల్దకల్ జనవరి9, ప్రభాతవార్త;** మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో నేతువానీపల్లి .యూనిట్ 2 ఆధ్వర్యంలో నేతువానిపల్లి తాండ గ్రామాలలో ప్రత్యేక శీతాకాల శిబిరాలను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణ తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమానికి అతిదులుగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ నాయక్, స్థానికపాఠశాల హెచ్ఎం రావడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జి. కృష్ణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సేవాగుణంతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుంది అని ఈ ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా వారం రోజులు విద్యార్థులు ఈ గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేటట్లు, మూఢనమ్మకాలపై అవగాహన కలిగించేటట్లు , ప్రభుత్వ పథకాలను వినియోగించుకునేటట్లు ప్రజలతో మమేకమవుతూ అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పద్మా వెంకటేశ నాయక్ మాట్లాడుతూ ఈ శిబిరంలో భాగంగా మా గ్రామాన్ని ఎంచుకోవడంమా అదృష్టంగా భావిస్తున్నామని వాలంటీర్లు తమయొక్క క్రమశిక్షణ, సేవాగుణాన్ని ప్రజలలో పెంపొందించాలని ముఖ్యంగా గ్రామ చైతన్యంలో వాలంటీర్లు భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామని కావున సహాయ సహకార్యాలు అందిస్తామని సూచించారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ముఖ్యంగా వాలంటీర్లు బాల్య వివాహాలపై మరియు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు యూనిట్ 1 రామాంజనేయులుగౌడ్, యూనిట్ 2 భాగ్యలక్ష్మి ,అధ్యాపకులు నరసింహులు, శ్రీకాంత్, రాఘవేంద్ర, సుధాకర్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం మంత్రి వాకిటి శ్రీహరికి వినతి


మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న కొత్తపల్లి గ్రామస్తులు

**నారాయణపేట, జనవరి 9 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన అభివృద్ధి సమస్యలను గ్రామ ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, కొత్తపల్లి–పాతపల్లి లింక్ రోడ్డు నిర్మాణం, అలాగే కొత్తపల్లి నుంచి గున్ముక్ల వరకు రహదారి పూర్తి చేయాలంటూ రాతపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు బిజ్వార్‌నుంచి రెండు కిలోమీటర్ల రోడ్డు ఇప్పటికే మంజూరు అయినప్పటికీ, మిగిలిన 150 మీటర్ల బీటీ రోడ్డు,120మీటర్ల సీసీరోడ్డు పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. గ్రామ ప్రతినిధుల విజ్ఞప్తిని మంత్రి శ్రద్ధగా పరిశీలించి సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలకు వెంటనే సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, వార్డు మెంబర్ చిన్న కర్రే బాలప్ప, ఆర్.నరసింహ, అంకెంపల్లి నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా తమ డిమాండ్లు ఉన్నాయని వారు స్పష్టం చేశారు. మంత్రి హామీతో కొత్తపల్లి గ్రామంలో అభివృద్ధిపై ఆశలు పునరుజ్జీవించాయి. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పనులు త్వరలోనే ప్రారంభమవుతాయనే నమ్మకం గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది.

## మంతన్‌గోడ్ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న సర్పంచ్ రాజేందర్‌గౌడ్

**మక్తల్ టౌన్,జనవరి 9ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్ గ్రామాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని సర్పంచ్ రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ప్రజలు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలకు సంబంధించి గ్రామంలో ఉన్న మురుగునీటి గుంతలను పూడ్చుడం,రోడ్ల పైనఉన్న గుంతలను మొరం సహాయంతో పూడ్చుడం, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాటు, సిసిరోడ్లు, డ్రైనేజీలు, టీచర్ల కొరత, ఇతర సౌకర్యాలు, తాగునీటి కోసం స్టీల్‌ట్యాంక్ ఏర్పాటు,విద్యుత్ సమస్య, బాల్యవివాహాలు, ఇతర మూఢాచారాలపై అవగాహన వంటి అన్ని అంశాలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో పాటు మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీల, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## చనిపోయిన కోళ్లను పడేయొద్దు

### యజమానులు కోళ్లను పడేస్తే జరిమానా విధింపు


ఉప్పునుంతల గ్రామపంచాయతీ కార్యాలయంలో కోళ్ల ఫారం యజమానులతో ప్రత్యేక సమావేశం

**ఉప్పునుంతల, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కోళ్ల ఫారం యజమానులు చనిపోయిన కోళ్లను పడేయొద్దని దీంతో పిచ్చి కుక్కల బెడద అధికమైందని కోళ్ల ఫారం యజమానులు గమనించాలని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ల ఫారం యజమానులతో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక సమావేశం నిర్వహించి కోళ్ల ఫారాలలో చనిపోయిన కోళ్లను రోడ్లపై పడేయకుండా ఫారంకు సమీపంలో గోతులు తీసి పడేయాలని, వెంటనే గోతిని పూడ్చి వేయాలని సూచించారు. అలా ఇష్టం వచ్చినట్టు చనిపోయిన కోళ్లను పడేస్తే మొదటగా హెచ్చరికలు ఉంటాయని, తదుపరి జరిమానాలు విధించడం జరుగుతుందని కోళ్ల ఫారం యజమానులకు సూచించారు.

## ఏవిఆర్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థులకు రంగవల్లి పోటీలు



**గండీడ్. జనవరి9, ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ఏ.వి.ఆర్ గ్లోబల్ స్కూల్‌లో పాఠశాల యజమాన్యం విద్యా ర్థులకు రంగవల్లి పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభను కనబరచిన మొదటి, రెండవ బహుమతులను గండీడ్ గ్రామ సర్పంచ్ రాగేరి భగవంతు రెడ్డి, ఉపసర్పంచ్ చెన్నయ్యల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు ఇలాంటి మరిన్ని పోటీ కార్యక్రమాలు నిర్వహించాలని, దీంతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసిన వారు అవుతారని అన్నారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాల ప్రిన్సిపల్ అంజయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం, వార్డు మెంబర్‌లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంతులమ్మలా మారి పాటలు బోధించి

(మొదటి పేజీ తరువాయి)

విషయాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తదనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, పప్పులో ఆకుకూరలు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వంట సిబ్బంది ఇచ్చిన వివరణకు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజనం మెనూ తప్పకుండా పాటించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్టోర్ రూమ్, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు.అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిన కలెక్టర్, సంక్రాంతి సెలవుల్లో పిల్లలతో సమయం గడపాలని, వారి అలవాట్లను గమనిస్తూ మంచి సూచనలు ఇవ్వాలని సూచించారు.కేజీబీవీలో విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అన్ని సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువెళ్లడం జరిగిందన్నారు.బ్రిడ్జి నిర్మాణం పైన ప్రభుత్వం జీవో విడుదల చేసిందనీ,ఇరిగేషన్ బ్రిడ్జి కాకుండా ఆర్ అండ్ బీ బ్రిడ్జిగా దానిని మార్చారనీ,దీని వల్ల జూరాల ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం కట్టే బ్రిడ్జి ఇక్కడి నుంచి తరలించరాదని,జూరాల ప్రాజెక్టు కూలిపోయిన మాకు పట్టదుఅన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందనీ ఆరోపించారు.అవగాహన ఉండి ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నారా? అవగాహన రహిత్యంగా సలహాలు ఇస్తున్నారా అర్థం కావడం లేదన్నారు. ఈ అంశం ఇరిగేషన్ అధికారులు, సీఎం దృష్టికి తీసుకువెళ్లారా బ్రిడ్జి ఎందుకు మంజూరు అయ్యిందనేది సీఎం కి అసలు తెలుసా అని ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వరరెడ్డి ,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఇండ్ల పంపిణీకి పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ మ్యాపునుపరిశీలించి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇతరపనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు పరిశీలించారు. నిబంధనల ప్రకారం 5ఎకరాల స్థలాన్ని విద్యాలయానికి కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్రం నుంచి సంబంధిత అధికారులుగద్వాలకు వచ్చి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణంపూర్తయ్యే వరకువచ్చే విద్యాసంవత్సరంలో తాత్కాలికంగా గద్వాల కేజీబీవీలో తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు.అదనపుకలెక్టర్ లక్ష్మీనారాయణ, విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, టీజీఎంఎస్ ఐడీసీ ఈఈ వేణుగోపాల్,ఏఈ రహీం,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హను మంతమ్మ,గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేలా సహకారం

(మొదటి పేజీ తరువాయి)

వనపర్తి జిల్లా నుండి కొట్టి ఉండాలని వనపర్తి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గెలుపు ఓటముల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంటుందని, ఆ తేడాను అధిగమించిన వారు విజేతలుగా నిలుస్తారని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదర్శసురభి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు సిఎం కప్‌ను గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సిఎం.కప్ క్రీడల్లో భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్,జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, డిఈఓ అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డీఎస్పీ వెంకటేశ్వరరావు,తహసిల్దార్ రమేష్‌రెడ్డి,ఎస్‌జిఎఫ్ సెక్రటరీ పోలమోని కుమార్, పిడిలు, పిటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజలకు భరోసా ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే అసలైన అభివృద్ధి అని, వైద్య రంగంలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలను నిర్ణయిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండామనోహర్, హెచ్ఓడి డా.మాధవి, స్త్రీ వైద్యనిపుణులు డా. ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి మహిళా మృతి

**అలంపూర్ జనవరి9,ప్రభాతవార్త:** అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామానికి చెందిన పుట్ట నరసమ్మ (33)మృతి చెందినట్లు అలంపూర్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం క్యాతూరు గ్రామానికి చెందిన పుట్ట నరసమను కొత్తకోట మండలం అప్పర గ్రామానికి చెందిన గోకారికిచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టగా వివాహం అయిన రెండు సంవత్సరాలకే భార్య తన పుట్టినిల్లు అయినఅలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి పది సంవత్సరాల క్రితం వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేది. డిసెంబర్ 27న పుట్ట నరసమ్మగడ్డివాము మందు తాగడంతో వెంటనే కుటుంబ సభ్యులు కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించారు. హాస్పటల్లో ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో వెంటనే హైద రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమిం చడంతో ఆమె శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలి తమ్ముడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

**భూత్పూర్,జనవరి9,ప్రభాతవార్త:** జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ శుక్రవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీబాలికల విద్యాలయం(కేజీబీవీ)ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,వంటశాల తది తర రూంలను కలెక్టర్ పరిశీలించారు.మరో రెండు నెలల్లో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థినులుర్యాంకులు సాధిం చేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు.విద్యార్థినుల విద్యా ప్రగతి పత్రాలను పరిశీలించారు. కలెక్టర్ వెంటఎంపీ డీఓ ఉమాదేవి, ఎంపీఓ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,ఎంఈఓ ఉషారాణి, కేజీబీవీ ఎస్ఓ ప్రశాంతి ఉన్నారు.

## శివాలయ నిర్మాణానికి విరాళం

**రాజాపూర్, జనవరి 9 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని కుచ్చురకల్ గ్రామంలో శివాలయం నిర్మాణం కోసం శుక్రవారం గ్రామానికి చెందిన అల్మూరి శ్రీనివాస్ 50116/ రూపాయలు విరాళం అందజేశారు. అలాగే ఒగ్గు అశోక్ గౌడ్ రూ.50116లను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాపురి వెంకటయ్యగౌడ్ ,ఉప సర్పంచ్ తిరుపతమ్మ, ఆనంద్ గౌడ్, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య, నరసయ్య, కర్ణాకర్‌గౌడ్, వార్డ్ మెంబర్లు రాఘ వేందర్, అనిల్‌గౌడ్, గోపాల్,రాధాబాయ్, సరస్వతి, జంగమ్మ, వెంకటయ్య, రాకేష్, కృష్ణయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**రాజాపూర్,జనవరి 9 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

**లింగాల, జనవరి9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల రంగవల్లికలు వేశారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులువిద్యార్థులకు సంక్రాంతి పండుగ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బషీర్ అహ్మద్,ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కొండయ్య,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిన్నంబావి, జనవరి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో అనారోగ్య భాదితులకు అపన్నహస్తంగా సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామంలో 2 లక్షల 39 వేల చెక్కును గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉప సర్పంచ్ నరేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావులు బాధిత కుటుంబ సభ్యులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పేద అనార్యోగ బాధితులకు అండగా చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. గ్రామానికి చెందిన బోయ్య రమణయ్య రూ.60 వేలు, మూగి బీరయ్య రూ.60 వేలు, సాకలి సాయిలు రూ.55 వేలు, జుర్రు కురుమయ్య రూ.59 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు, సొసైటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, విద్యాసాగర్ రావు, హనుమంతరావు, రాజ్‌కుమార్, లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు, సాకలి సాయిలు, పరశురాముడు పాల్గొన్నారు.

## సంక్రాతి ముగ్గుల పోటీలు

**మక్తల్ టౌన్, జనవరి9 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలలో ఉండి చదువుకుంటున్న పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ సంబరాలు జరుపుకునే అవకాశం కల్పించాలని గౌరవ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ సూచనలు చేశారు. కమిషనర్ సార్ఆదేశాల మేరకు డిఎస్‌సిడిఓ నారాయణపేట అబ్దుల్ ఖలీల్ ఆశీస్సులతో గవర్నమెంట్ ఎస్సీ బాలికల హాస్టల్ మక్తల్, మాగనూర్ వసతి గృహాలలో ముగ్గుల పోటీలు నిర్వహించే వారికి బహుమతులు అందజేయడం జరిగినది. ముందుగా భోగిమంటల చుట్టూ మహిళలు బాలికలు బొడ్డెమ్మ వేశారు. ఇందులో భాగంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ బి.అనిత ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా విద్యార్థులు పోటా పోటీగా ముగ్గులు వేశారు, అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ బి.అనిత కుమారి,సునీత, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను పెంపొందించే లక్ష్యమే ఫుడ్ ఫెస్టివల్

**అలంపూర్ జనవరి9, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యతను పెంపొందించే లక్ష్యమే ఫుడ్ ఫెస్టివల్ అని హర్యానా రాష్ట్ర సంస్కృతి భాష అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి అన్నారు. శుక్రవారం అల్లంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామంలో ఉన్న పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు కల్పించిన అవగాహన సదస్సులో అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులు చురుగ్గా పాల్గొని హర్యాన రాష్ట్రానికి చెందిన సాంప్రదాయ ఆహార పదార్థాలు,వేషధారణ,భాష,పరిచయం జీవన శైలి,గురించి ఆకర్షణీయంగా విద్యార్థులు చక్కగా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఫుడ్‌ఫెస్టివల్ ద్వారా విద్యార్థుల్లో జాతీయఔఐక్యత,సాంస్కృతిక వైవిధ్యంపై అవగాహన పెరిగిందన్నారు. పిఎమ్ ఎస్ హెచ్‌ఆర్ఐ, జెడ్పి హెచ్ ఎస్,క్యాతూర్ పాఠశాలలోఫుడ్ ఫెస్టివల్, హర్యానా సంస్కృతి,భాష కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం సంపూర్ణ సహకారం అందించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఏక్ భారత్ శ్రేష్ట భారత్ తిమ్మయ్య,మధు, వసంత్, రవి,కరుణాకర్, మద్దిలేటి, సుధాకర్, రాజు, చందు, బాబు, కళ్యాణి,శైలజ, దేశమని, ప్రియదర్శిని,తదితరులు ఉన్నారు.

## మెగా వైద్య శిబిరం విజయవంతం

**నారాయణ పేట, జనవరి 9 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.స్త్రీ వైద్యం, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, యూరాలజీ మూత్ర సంబంధిత వ్యాధులపై నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 190 మంది రోగులు పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా ఓపీ సేవలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు రూ.3,500 విలువ గల బీఎండీ స్కానింగ్‌ను కూడా ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, శస్త్ర చికిత్స నిపుణులు డా గీత, డా. విశ్వనాథ్ మాట్లాడుతూ శీతాకాలంలో షుగర్, ఆస్తమా, అధిక రక్తపోటు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తులు దెబ్బలు తగలకుండా జాగ్రత్తలుపాటించాలని, ప్రతిరోజు కనీసం గంటపాటు వ్యాయామం లేదా వాకింగ్‌చేయాలని,ఆహార అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు వైద్య పరీక్షలు చేయించు కోవడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్, యూరాలజీ వైద్యులు డా. నరేందర్ రాథోడ్, డా.వివేకానంద్, డా. యస్. కృష్ణ, స్త్రీ వైద్య నిపుణులు డా.కొండమ్మ, డా. ఫోసెప్, డా. భరత్, డా. సునీల్, డా. సోని తదితర వైద్యులు పాల్గొని సేవలందించారు.

## డ్రగ్స్,మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

**నారాయణ పేట, జనవరి9 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే) సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పేట ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ హాజమ్మ విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వలన వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. అలాగే పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, అందుకోసమే పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు యువత మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, యువకులు దేశానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత తీసుకోవాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలిపారు మత్తు పదార్థాలపై ఏదైనా సమాచారం లేదా ఫిర్యాదుల కోసం 1933, 15100 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి వివరాలు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు నర్సింలు, కె.నారాయణ, వర్ణమ్మ, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం కోట్ల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ గౌడ్, ఆనంద్, మౌలాలి, పంచాయతీ సెక్రటరీ రవికుమార్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణులకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ జనవరి 9 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ విభాగాన్ని పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ల వివరాలను అక్కడి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓపీలో ఎలాంటి రకాల కేసులు వస్తున్నాయో వివరాలు సేకరించారు. అనంతరం ఇన్‌పేషెంట్ వార్డు, ల్యాబ్, ఔషధాలను నిల్వ ఉంచే డ్రగ్ స్టోర్, ప్రసూతి విభాగం తదితర విభాగాలను పరిశీలించారు. వార్డులను సందర్శిస్తూ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అన్ని రకాల అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో జరుగుతున్న డెలివరీల వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.అలాగే ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు మెడికల్ ఆఫీసర్ డా. నరేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



పిహెచ్‌సి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

# సంక్రాంతి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి

- దొంగతనాల నివారణకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త:** రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా రూరల్ ప్రాంతాలు, గ్రామాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్లు మొదలైన ప్రాంతాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలనిసూచించారు.అలాగే పొరుగువారికి లేదా గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాల నివారణకుసంబంధించి పోలీస్‌శాఖ జారీ చేసిన నియమాలు, సూచనలను గ్రామీణ ప్రజలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, తెలియని వాహనాలు లేదా అసాధారణ కదలికలు కనిపిస్తే వెంటనే డయల్100లేదా112 నంబర్లకుసమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామీణ ప్రాంతాల్లో శాంతియుతంగా, సురక్షితంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు.



ఎస్పీ జానకి

# మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించాలి

- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి
- జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన టీయుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

**వనపర్తి, జనవరి 9 ప్రభాతవార్త:** యువత, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ఇటీవల వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీతారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులతో పలు అంశాలపై జిల్లా ఎస్పీ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వనపర్తి జిల్లాలో యువత చెడుదారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాజాన్ని, ప్రధానంగా యువత, విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి, మాదక ద్రవ్యాలు కల్తీకల్లు, మద్యం తదితర మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, బాల్య వివాహాల నియంత్రణపై పోలీసు శాఖ ప్రధానంగా దృష్టి సారిస్తుందని చెప్పారు. నార్కోటిక్స్, డ్రగ్స్ వంటి వాటిపై తాను గతంలో పనిచేసిన ప్రాంతాల్లో ఉక్కు పాదం మోపడం జరిగిందని వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అలాంటి వాటి పట్ల మీడియా విరివిగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని కోరారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఎంతోమంది జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా సామాజిక బాధ్యతగా ఆరోగ్య సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. టీయుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ గతంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించడంతో పాటు యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా భవిష్యత్తులో తమ యూనియన్ ఆధ్వర్యంలో మదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని అందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకుంటామని అన్నారు. పోలీస్ శాఖ, జర్నలిస్టులు సమన్వయంతో పనిచేస్తూ నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్లు మల్యాల బాలస్వామి, ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాధవరావు,బి.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, గోపాల్, కోశాధికారి ద్వారపోగు మన్యం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు సాగర్, నరసింహారాజు, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్, టౌన్ అధ్యక్షుడు అరుణ్, యూనియన్ జిల్లా నాయకులు వెంకట్‌గౌడ్, లక్ష్మణ్,తిరుపతయ్య, ఫారూఖ్ పటేల్, ధనుష్,రంగస్వామి, సురేష్, అరుణ్, చిన్న రాజు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీని సన్మానిస్తున్న టీయుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ నాయకులు

# అందరం కలసి పనిచేద్దాం

- గెలుపు బాటలో ఉండే ప్రతి ఒక్కరికి టికెట్లు
- ఫామ్ హౌసుల పాలన దూరం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త అనే తేడా లేకుండా అందరం కలిసిపోయి పార్టీ పటిష్టత కోసం ఐక్యంగ పనిచేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోనే ఆర్జి గార్డెన్స్‌లో నిర్వహించిన వనపర్తి మున్సిపాలిటీ 33 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రానున్న వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండానే ఎజెండాగా భావించి ప్రతి ఒక్కరు పని చేయాలని వారు సూచించారు.ఫామ్ హౌస్‌ల పాలన దూరం చేసేందుకు వనపర్తి పట్టణంలోని ప్రతి ఒక్కరూ పనిచేశారని దాంతో బీఆర్ఎస్ అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకలను అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పాత కొత్త భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి ఇప్పటివరకుదాదాపు 100కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తో ఎవ్వరి పేరును సూచించిన ప్రతి ఒక్కరు వారి గెలుపు కోసం పనిచేయాలని వారన్నారు. రిజర్వేషన్ల ప్రకారం క్షేత్రస్థాయిలో వ్యక్తుల ప్రాధాన్యతను బట్టి సర్వేలు చేయించి గెలుపు బాటలో ఉండే ప్రతి ఒక్కరికి టికెట్లుఅందుతాయని వారికి ప్రమోషన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మనస్ఫూర్తిగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సభ్యులు శంకరప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, శ్రీలత రెడ్డి, తిరుపతయ్య గౌడ్, బి.కృష్ణ, పుట్టపాకుల మహేష్, ధనలక్ష్మి,పట్టణ మాజీకౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రజలందరి సామాజిక బాధ్యత

**రాజాపూర్, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, రోడ్డు భద్రత ప్రజలందరి సామాజిక బాధ్యత అని రాజాపూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ శివానంద్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తమ తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులు సూచించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెంట్ ధరించాలని బైకును తీసుకొనిబయటికి వెళ్లేటప్పుడుపిల్లలు సైతం వారి తల్లిదండ్రులకు హెల్మెట్ ఉండేలా చూడాలన్నారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఎస్ఐ శివానందగౌడ్ సూచించారు. పాఠశాల ఆవరణలో పలువురు విద్యార్థులు వేసిన ముగ్గులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.అంతకుముందు మండల విద్యాధికారి సుధాకర్ రోడ్డు భద్రతలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్దకల్ శ్రీతిమ్మప్ప స్వామి హుండీ లెక్కింపు

**గద్వాల జనవరి 9, ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు శుక్రవారం జరగగా రూ.29,42,618 ఆదాయం లభించినట్లు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించిన హుండీ లెక్కింపులో గత ఏడాది రూ.25,62,300 రాగాఈసారి రూ.3,80,318 ఆదాయం పెరిగిందని తెలిపారు. అలాగే చింతల ముని దేవాలయం ఆదాయం ఈసారి 1,32, 406 ఆదాయం లభించిందని గత ఏడాది రూ.85,832 వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ మరియు శీజులీ సేవ సమితి నిర్వాకుడు అభిలాష్ ఆధ్వర్యంలో సభ్యులు దాదాపు 200 మంది పాల్గొని ఉండే లెక్కింపు నిర్వహించారు. అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావుబాబురావు మధుసూదన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.

## సోదరి మృతి..

**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోదరుడు ఫిర్యాదు**

**రాజాపూర్, జనవరి 9 ప్రభాతవార్త :** తన చెల్లెలు మృతి పట్ల తమకు అనుమానాలు ఉన్నాయని,విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నవాబుపేట మండలంలోకిరేవు గ్రామానికి చెందిన తెలుగు విజయ్‌కుమార్ శుక్రవారంపోలీసులకు ఇచ్చినఫిర్యాదులో పేర్కొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలోని ఓఅద్దె భవనంలో నివాసముంటున్న తన సోదరి విజయలక్ష్మి గురువారం రాత్రి మృతి చెందినదని, విజయలక్ష్మి మృతి పట్ల తమకు అనుమానాలు ఉన్నాయని, విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలుతీసుకోవాలనికోరుతూ మృతురాలు సోదరుడు విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శివానంద్ గౌడ్ తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**సర్పంచ్ మంద జ్ఞానేశ్వర్ రెడ్డి**

**లింగాల, జనవరి 9 ప్రభాతవార్త:** గ్రామస్తుల అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ మంద జ్ఞానేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంద జ్ఞానేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామసభలో పారిశుధ్యంపై ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడంతో శుక్రవారం గ్రామంలో పిచ్చిమొక్కలు తొలగించే పనులు చేపట్టారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు సక్రమంగా సిసి రోడ్లు లేని చోట సిసిరోడ్లు, వీధిలైట్లు, విద్యుత్ సమస్యలు, స్థంబాలు తోలగించుట వంటి సమస్యలను గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,రేషన్ డీలర్ రఘురాములు, గ్రామస్తులు వెంకటస్వామి,రాజు, సుల్తాన్ పాషా, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌తో క్రీడా ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

**గద్వాల, జనవరి 9, ప్రభాతవార్త:** ఔత్సాహిక క్రీడాకారులు సీఎం కప్ ద్వారా తమ క్రీడాప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం సీఎం కప్2025 పోస్టర్లను జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ ఐడిఓసిలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12, 13 తేదీలలో జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో టార్చ్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ టార్చ్ ర్యాలీలో అన్ని మండలాల విద్యాధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి, మండల స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేయాలన్నారు. మండల స్థాయిలో ఈ నెల 28 నుంచి 31 వరకు, నియోజవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు,జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10నుంచి14 వరకు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటినక్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ కృష్ణయ్య, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు బీసన్న, ఫుట్బాల్ సంఘం కార్యదర్శి విజయ్, బషీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రాజోలి గ్రామంలోనే కార్యాలయాలు నిర్మించాలని వినతి

**అలంపూర్ జనవరి9, ప్రభాతవార్త:** తుంగభద్ర నది ఒడ్డున ఉన్న రాజోలి గ్రామం 2009లో భీభత్సమైన వరదలకు గురైంది. ఆ సమయంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత కోసం గ్రామానికి దూరంగా కొత్త రాజోలి గ్రామాన్ని ఏర్పాటు చేసింది.కొత్త ప్రాంతంలో స్థిరపడ్డ తర్వాత, గ్రామ ప్రజల ఆందోళనలతో రాజోలి గ్రామంమండల కేంద్రంగా మారింది.ప్రస్తుతం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలనే ప్రణాళికలు అమలులో ఉన్నాయి.కానీ కొంతమంది ఈ కొత్త భవనాలను పాత రాజోలి గ్రామ పరిధిలోనే నిర్మించాలని కోరారు. దీనిపై శుక్రవారం గ్రామస్తులు నిరసన చేపట్టి, కొత్త రాజోలిగ్రామంలోనే కార్యాలయాలను నిర్మించాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడల ర్యాలీ

**చిన్నంబావి, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రతిభగల గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి సీఎం కప్ క్రీడలను ప్రభుత్వ నిర్వహిస్తుందని మండల ఎంపీడీవో ఆదర్శ గౌడ్, తహల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ రాజేందర్ రావు లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి సీఎం కప్ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 17 నుండి నిర్వహించే క్రీడలలో గ్రామీణ స్థాయి నుండి మండల జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని వసతులతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించే విధంగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలోవివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఐక్య సంఘం భవనానికి స్థలాన్ని కేటాయించండి

**సర్పంచ్‌కు విన్నవించిన గ్రామ సంఘం సభ్యులు**

**రాజాపూర్, జనవరి 9 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలో గ్రామఐక్య సంఘం భవన నిర్మాణానికై స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శుక్రవారం రాజాపూర్ సర్పంచ్ కావలి రామకృష్ణకు గ్రామ ఐక్య సంఘం సభ్యులు వినతి పత్రం సమర్పించారు.గ్రామంలో గ్రామ సంఘానికి సంబంధించి భవనంలేనందున ఇబ్బందులుపడుతున్నామని సర్పంచ్ స్పందించి భవనాన్ని నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని రాజాపూర్ గ్రామసంఘం 1,2,3వ గ్రామ సంఘం సభ్యులువారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై సర్పంచ్ కావలి రామకృష్ణ స్పందిస్తూ గ్రామ సంఘం భవన స్థలం ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల జనవరి9, ప్రభాతవార్త:** తెలంగాణ ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని నుషిత హాజరై తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం కొత్త విద్యార్థులను చేర్పించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని విద్యార్థులు శాలువా పక్కనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అతికుర్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అలంపూర్ జనవరి 9, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూర్ నందు 2025 2026 విద్యా సంవత్సర్సర చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల చే స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించ బడినది. విద్యార్థులే ఉపాధ్యాయులై వారిచే స్వయంగా పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా విధులు నిర్వహించిన్న కుమారి కె. రాజేశ్వరి మాట్లాడుతూ పాఠాలు చెప్పడమే కాకుండా, పాఠశాలక్రమశిక్షణ , ప్రార్థనా సమావేశం నిర్వహణ వంటి బాధ్యతలను కూడా విద్యార్థులే చూకోవడం ఆ ఒక్క రోజు ఉపాధ్యాయుడిగా మారడం వల్ల, ఒక తరగతిని నియంత్రించడం, అర్థమయ్యేలా పాఠం చెప్పడం ఎంత కష్టంతో కూడుకున్నదో ఈ స్వయం పరిపాలన దినోత్సవం మాకు ఒక మరచిపోలేని మధురానుభూతిని అందించిందని అన్నారు.ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో కలెక్టర్‌గా పవిత్ర,జిల్లా విద్యాధికారిగా డి.మహిమ,మండల విద్యాధికారిగా జి.జయలక్ష్మి, గెజిటెడ్ హెడ్మాస్టర్ గా కె.రాజేశ్వరి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా హరినాథ్ గౌడ్, యస్ కిషోర్ సీనియర్ ఉపాధ్యాయులు గా కె బి నరసింహ, హెచ్ కిషోర్ అడిషనల్ కలెక్టర్‌గా లేపాక్షి, నవ్య, ఆకాశవి ఉన్నారు.

## అభివృద్ధి పనులకు కీలక తీర్మానాలు

**ధన్వాడ, జనవరి9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం సర్పంచ్ పి. జ్యోతి రామచంద్రయ్య సారథ్యంలో జరిగింది. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల పురోగతిపై ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించారు. సమావేశంలో ధన్వాడకు మంజూరైన గ్రామ మహిళా సమాఖ్య భవనం గోదాం భవన నిర్మాణం కోసం ధరమ్ భాయ్ మటం దగ్గర భూమి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామపంచాయతీ భవనం పాతబడి ఉండటం వల్ల తక్షణ మరమ్మతులు చేపట్టాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.గ్రామంలో రాత్రివేళ ప్రజలకు సురక్షితంగా రాకపోకలు సాగేందుకు ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, అలాగే కొన్ని ప్రాంతాల్లో దెబ్బతిన్న పైప్‌లైన్ మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,కారోబార్‌బాలకృష్ణ, ఉదయభాను పాల్గొన్నారు.